# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com - web: cpimap.org


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,

తేదీ : జూలై 25, 2016.

## విద్యార్థులపై లాఠీఛార్జీ, అరెస్టులకు ఖండన..

సాంఘీక సంక్షేమ హాస్టళ్ళ మూసివేతను వ్యతిరేకిస్తూ, దళిత, గిరిజన, వెనుకబడిన తరగతుల విద్యార్థుల మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీల పెంపుదల తదితర సమస్యలపై విజయవాడలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జీ చేసి అక్రమంగా అరెస్టు చేయడాన్ని భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది.

విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు గత కొంతకాలంనుండి ఆందోళనలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మొండి వైఖరిని ప్రదర్శిస్తోంది. పెరిగిన ధరలతో హాస్టళ్ళలో మెస్ ఛార్జీలు చాలక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నప్పటికీ ముఖ్యమంత్రి నిర్లక్ష్య వైఖరితో వున్నారు. సాంఘీక సంక్షేమ హాస్టళ్ళను మూసివేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నింది. ఇటువంటి స్థితిలో గత్యంతరం లేక ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు గత మూడు రోజులనుండి దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం. పైపెచ్చు వివిధ జిల్లాలనుండి వచ్చి ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు జులుం చెలాయించడం, లాఠీఛార్జీ చేసి విద్యార్థులను గాయపరచడం, అక్రమంగా అరెస్టు చేయడం గర్హనీయం. నిరాహారదీక్ష శిభిరాన్ని కూల్చివేసి దీక్షలో వున్న విద్యార్థి నాయకులపై కూడా దౌర్జన్యం చేయడం అమానుషం. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని, సాంఘీక సంక్షేమ హాస్టళ్ళ విద్యార్థుల న్యాయమైన కోర్కెలను వెంటనే పరిష్కరించాలని సిపియం డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి